క్లుప్తంగా

అమ్మవారికి వెండి త్రిశూలం వితరణ



బెటాలియన్ కమాండెంట్‌కు వెండి త్రిశూలాన్ని అందజేస్తున్న దాతలు

సిద్దవటం : శ్రీ దుర్గా మాత అమ్మవారికి వెండి త్రిశూలాన్ని కమాండెంటు శ్రీనివాసరావుకు శుక్రవారం రాజా జువెలర్స్ అధినేత రాజశేఖర్‌రెడ్డి అందజేశారు. ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లోని దుర్గా మాత అమ్మవారికి కడపకు చెందిన రాజా జువెలర్స్ అధినేత జె. రాజశేఖర్‌రెడ్డి వెండి త్రిశూలాన్ని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమాండెంట్ సతీమణి భాగ్యలత, ఆఫీసర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

రామాపురం : మండలంలోని కల్పనాయిని చెరువు గ్రామం గాలంగుండ్లపల్లె సమీపంలో ఉన్న గంగమ్మ తల్లి ప్రతిష్ట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవంలో చెక్క భజనలు, కోలాటాలు భక్తులను అలరించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, వైస్ ఎంపీపీ నాగరాణి, సర్పంచ్ వెంకటరామిరెడ్డి, సూరం వెంకటసుబ్బారెడ్డి, కనపర్తి చెన్నారెడ్డి, రాఘవ, వెంకటసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, చెన్నారెడ్డి, సిద్దయ్య, జనార్దన్, చలపతి, శివశంకర్, మున్నయ్య, నాగేంద్ర, రాజు, శివయ్య, వీరాంజి, గ్రామస్తులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ స్కూల్ ప్రారంభం

రాయచోటి : నైపుణ్యతతో కూడిన డ్రైవింగ్ శిక్షణతోనే రోడ్డు ప్రమాదాల నివారణకు చెక్ పెట్టవచ్చని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకీయా ఖానంలు అభిప్రాయపడ్డారు. రాయచోటి పట్టణంలోని చిత్తూరు మార్గంలో శుక్రవారం ఎఫ్ఎఫ్‌జీ డ్రైవింగ్ స్కూల్ ప్రారంభంలో వారు పాల్గొన్నారు. డ్రైవింగ్ శిక్షణ పొందడానికి వచ్చే వారికి అన్ని విధాలుగా ఏకాగ్రతతో కూడిన డ్రైవింగ్ చేసేలా శిక్షణను ఇవ్వాలన్నారు.

పీహెచ్‌సీని పరిశీలించిన పంజం



మందులను పరిశీలిస్తున్న పంజం సుకుమార్‌రెడ్డి, డా.రమేష్

రైల్వేకోడూరు : మండలంలోని అనంతరాజుపేట పంచాయతీలోని తంబిళ్ళవారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో టీకాలు, మందులు కొరత ఉన్నట్టు డాక్టర్ రమేష్ తనతోపాటు ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, సీఎం సలహాదారుడు ధనుంజయ్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చినట్టు తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన జిల్లా వైద్యాధికారులు మందులు, టీకాలను పంపించారని తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన మందులను డాక్టర్ రమేష్‌తో కలిసి పంజం పరిశీలించారు.

మినరల్ వాటర్ ప్లాంట్ల తనిఖీ

రాజంపేట : నందలూరు, రాజంపేటలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్లను శుక్రవారం కడపకు చెందిన అధికారుల బృందం పరిశీలించింది. ఇందులో విజిలెన్స్ సీఐ రామకృష్ణ, అగ్రికల్చరల్ ఆఫీసరు బాలగంగాధర్‌రెడ్డి, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శంషుద్దీన్‌లు ఉన్నారు. అనుమతులు, పరికరాలను పరిశీలించారు. మినరల్ వాటర్ ఉత్పత్తి తీరుతెన్నులను, వాటికి సంబంధించి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. శ్యాంపిల్ నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ మాట్లాడుతూ తనిఖీల్లో బయటపడిన విషయాలను ఒక నివేదిక ద్వారా ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. రాజంపేట మండలంలో మదనగోపాలపురం వద్దనున్న సాయిగంగా మినరల్ వాటర్ ప్లాంట్, నందలూరులోని స్టార్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించారు.

ఆదర్శ పాఠశాలలో ఓపెన్ డే



విద్యార్థినులతో మాట్లాడుతున్న అధ్యాపకులు

సంబేపల్లె : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం రాయచోటి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం ఓపెన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల విద్యా కమిషనర్ పోలా భాస్కర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్స్‌పాల్ దిలీప్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కాళాశాల అధ్యాపక బృందం విద్యార్థినితో మాట్లాడుతూ మహిళా కళాశాలలో వివిధ కోర్సుల గురించి వారికి తెలిపారు. అధ్యాపకులు కుమార్‌రాజు, విశ్వప్రసాద్, శివశంకర్‌యాదవ్, రామ్మోహన్‌రెడ్డి, విజయలక్ష్మి, నవనీత, సుగుణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ముస్తాబైన శైవక్షేత్రాలు


- భక్తుల రద్దీ దృష్ట్యా ఏర్పాట్లు చేసిన అధికారులు, కమిటీలు
- ప్రత్యేక బస్సులను నడవనున్న ఆర్టీసీ



సిద్దవటం: మాట్లాడుతున్న సీఐ పురుషోత్తంరాజు



రాజంపేట టౌన్: విద్యుద్దీపాలంకరణలో ఆది దంపతులు



ఓబులవారిపల్లె: ప్రకృతి రమణీయంగా కొండల నడుమ ఉన్న పసుపు గుండం



రాయచోటి టౌన్: అగస్త్యేశ్వర స్వామి ఆలయం



పుల్లంపేట: ప్రత్యేక అలంకారంలో స్వామి, అమ్మవారు



చిన్నమండెం: చలువ పందిరి ఏర్పాటు చేసిన దృశ్యం

రాయచోటి టౌన్ : మహాశివరాత్రి జాగారణకు శైవ క్షేత్రాలు ముస్తాబయ్యాయి. రాయచోటి పట్టణంలోని ప్రధాన అలయం అయిన వీరభద్రస్వామి ఆలయంలో వెలసిన శ్రీ అఘోరలింగేశ్వరుడి ఆలయం, పాత రాయచోటిలో వెలసిన అగస్త్యేశ్వర స్వామి ఆలయం, చెక్ పోస్టు వద్ద వెలసిన ఉమామహేశ్వరస్వామి ఆలయం, కొత్తపేటలో వెలసిన శివరామాలయం, బ్రాహ్మణ వీధి, చెన్నముక్కపల్లెలోని శివాలయాలలో శనివారం ఉదయం నుంచి పరమేశ్వరుడికి ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించడానికి సర్వం సిద్ధం చేస్తున్నారు. ఉదయం నుంచి స్వామి వారికి అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారు. అలాగే శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదం అందజేయనున్నారు.

రెండవ తలకోన.. గుండాలకోన

ఓబులవారిపల్లె : ప్రకృతి రమణీయంగా రెండవ తలకోనగా గుండాలకోన ప్రసిద్ధి గాంచింది. మండలంలోని వైకోట గ్రామానికి పదిహేను కిలోమీటర్ దూరంలోని శేషాచల అటవీప్రాంతంలోని గుండాలకోనలో నీలకంఠేశ్వరుణి ఆలయం నెలకొంది. ఆలయానికి పైభాగంలో ఏడుగుండాలు ఉన్నాయి. ఇందులో భక్తులు స్నానాలు ఆచరించి దైవదర్శనం చేసుకొన్నట్లైతే రోగాలు తొలిగిపోతాయని, సంతాన భాగ్యం కలుగుతుందని భక్తుల నమ్మకం. మహాశివరాత్రిని పురస్కరించుకొని భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సులను నడపనుంది.

చిన్నమండెంలో..

చిన్నమండెం : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు ఆయా ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న శివాలయాలు ముస్తాబయ్యాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాలలో అర్చకులు అభిషేకాలు, హోమాల నిర్వహణకు ఏర్పాట్లను పూర్తి చేశారు. పడమటికోన గవి మల్లీశ్వరస్వామి, మల్లూరు క్రాస్‌లో, చిన్నమండెం కస్బాలలో ఉన్న శివాలయాల్లో, బోనమల, చాకిబండలతో పాటు పలు ప్రాంతాలలో ఉన్న శివాలయాలు ఉత్సవాలతో పాటు స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని వీక్షించేందుకు వీలుగా చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : మహాశివరాత్రిని పురస్కరించుకొని పుల్లంపేటలోని శాంతిలింగేశ్వరస్వామి, అనంతంపల్లిలోని శివాలయం, మండలంలోని అనేక ప్రాంతాలలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. శుక్రవారం సాయంత్రం నుంచే శివాలయాలు విద్యుత్ అలంకారాలతో కనువిందు చేశాయి. మహిళలు ఇళ్ల శుభ్రపరుచుకొని ప్రత్యేక పూజలకు సిద్ధమవుతున్నారు.

భారీగా పోలీసు బందోబస్తు

సిద్దవటం : మహాశివరాత్రి ఉత్సవాలకు నిత్యపూజ స్వామి ఆలయం వద్ద భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశామని ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచలింగ కోన నుంచి నిత్యపూజ స్వామి కోన వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఇందుకోసం మొత్తం 217 మందితో పోలీసు బందోబస్తును కలిస్తున్నామన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ఎక్కడబడితే అక్కడ వాహనాలను నిలపవద్దన్నారు.

రామాపురంలో..

రామాపురం : మండలంలోని మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలను అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. మండలంలోని హసనాపురం గంగాభవాని సమేత మూలస్థానేశ్వర స్వామి ఆలయం, రాచపల్లి, చిట్లూరు, నల్లగుట్టపల్లె, గువ్వలచెరువు ఘాట్‌ల వద్ద శివాలయాల్లో వైభవంగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. మూలస్థానేశ్వర ఆలయంలో శనివారం రాత్రికి చెక్క భజనలు, కోలాటాలు, చాందిని బండ్లతో అంగరంగ వైభవంగా శివరాత్రి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు సి.వి.సుబ్బారెడ్డి తెలిపారు.

శైవక్షేత్రాలకు ఆర్టీసీ టికెట్ల ధరలను వెల్లడించిన డీఎం

రాజంపేట : రాజంపేట నుంచి శైవక్షేత్రాలకు నడుపుతున్న ఆర్టీసీ బస్సుల ప్రయాణపు చార్జీలను డీఎం గుండాల రమణయ్య శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. డిపో నుంచి 35 బస్సు సర్వీసులను నడుపుతున్నామన్నారు. రాజంపేట నుంచి హత్యరాలకు రూ.20, తలకోనకు రూ.250, గుండాలకోనకు రూ.85గా టికెట్ ధర నిర్ణయించామన్నారు.

ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌తో మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి భేటీ



మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి సన్మానిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట : ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిని వారివారి స్వగృహంలో శుక్రవారం మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి భేటీ అయ్యారు. ఎమ్మెల్యేతో పాటు స్టేట్ హౌసింగ్ డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, బీసీ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి సుధాకర్, కౌన్సిలర్ కూండ్ల రమణారెడ్డి, నాయకులు కృష్ణారావు, సత్యాల రామకృష్ణ, సర్పంచ్ హరి పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట



ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహం

సిద్దవటం : మండలంలోని మాధవరం-1 గ్రామంలో వెలసిన అమరలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం మంగళగౌరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద పండితులు వైభంగా నిర్వహించారు. శ్రీరామదాసు భావనారాయణ ఆయన సతీమణి భాగ్యలక్ష్మీలు విగ్రహానికి ఆర్థికంగా సహకరించారు. వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అమ్మవారి విగ్రహానికి ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట చేశారు. మహిళలు, గ్రామ పెద్దలు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని, తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం

ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కరరావు



ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఆస్కరరావు

రాయచోటి : ఉద్యోగ సమస్యలను ప్రభుత్వం సత్వరం పరిష్కారం చేయకుంటే ఏప్రిల్ నుంచి దశలవారీగా ఉద్యమిస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కర రావు అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు వై.శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన ప్రభుత్వ ఉద్యోగుల కార్యాలయంలో జిల్లాస్థాయి ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు బకాయిపడ్డ ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో చెల్లించకపోవడం, ఉద్యోగుల జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ సేవింగ్స్ ఖాతాల నుంచి రుణాలు విడుదల చేయకపోవడం, జీతాలు సకాలంలో పడకపోవడం, పీఆర్‌సీ సమస్యలు పరిష్కారం చేయకపోవడం పట్ల ఉద్యోగులలో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన విన్నవం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రాజు, కార్యదర్శి బాబాసాహెబ్, కృష్ణా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణబాబు, విశాఖ జిల్లా కార్యదర్శి రవిశంకర్, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలాజీ, జిల్లా కోశాధికారి సుధాకర్‌రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డినాయక్, వివేకానంద, రెవెన్యూ సంఘం అధ్యక్షుడు రమేష్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్‌మెంట్ రమేష్, కృష్ణవేణి, తాలూకా అధ్యక్షుడు సాయికుమార్, కార్యదర్శి సుజిత్, శ్రీనివాసులునాయక్, సదాశివారెడ్డి, వలీ, కవిత, సావిత్రి, హౌస్ బిల్డింగ్ డైరెక్టర్ సిద్దయ్య, రాజా, కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ స్టేట్ కన్వీనర్ విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలకు వెన్నుదన్నుగా స్వచ్ఛంద సంస్థలు



మాట్లాడుతున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

గాలివీడు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థుల చదువులు, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా స్వచ్ఛంద సంస్థలు ముందడుగు వేశాయి. అందులో భాగంగా బెంగుళూరు వారి అపోటెక్స్, యునైటెడ్ వే, మనం సంస్థల సభ్యుల సహకారంతో మండల కేంద్రంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో రూ. 9.50లక్షలతో ఏర్పాటు చేసిన స్టెమ్ ల్యాబ్, ఆర్ఓ ప్లాంట్, 13 కుళాయిలతో ఏర్పాటు చేసిన హ్యాండ్ వాష్‌ను ప్రధానోపాధ్యాయురాలు నిర్మల ఆధ్వర్యంలో ఆయా సంస్థల ప్రతినిధులు యోగాంజనేయరెడ్డి, వైఎస్ ప్రకాష్, పద్మావతి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మల చేతులు మీదుగా ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ వివిధ స్వచ్ఛంద సంస్థల సేవా దృక్పథంతో నిధులను వెచ్చించి విద్యార్థులకు ఉపయోగకరమైన ఆధునిక సాంకేతిక సౌకర్యాలు కల్పించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు సంధ్య, భూషణ్ రెడ్డి, కాశీ విశ్వనాథ్ రెడ్డి, శ్రీనివాసులు, అర్షద్ షేక్షావలీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూతులను పరిశీలించిన ఆర్డీఓ



పోలింగ్ బూతులకు నెంబర్లు వేస్తున్న ఆర్డీఓ

సిద్దవటం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలోని పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం పోలింగ్ బూతులను కడప ఆర్డీఓ ధర్మచంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పట్టభద్రుల ఓట్లు 937, ఉపాధ్యాయుల ఓట్లు 46 ఉన్నాయన్నారు. పోలింగ్ కోసం సిద్దవటం జెడ్పీ హైస్కూల్లో 2 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశామన్నారు. ఉపాధ్యాయుల పోలింగ్ బూత్ నెంబర్ 37, పట్టభద్రుల పోలింగ్ బూత్ నెంబర్ 85 ఏర్పాటు చేశామన్నారు. ఈయన వెంట తహసీల్దారు శంకర్‌రావు, మండల సర్వేయర్ సుధాకర్, వీఆర్ఓ కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

‘ఈ-అన్నదాత’తో రైతులకు ప్రయోజనం

పెద్దతిప్పసముద్రం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-అన్నదాత పథకం దేశంలోని అన్ని వర్గాల రైతులందరికీ ఎంతో ప్రయోజనకరమని ఆ పథకం మండల ఇన్‌చార్జి డీ.మహేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశంలోని రూ.13.5 కోట్ల మంది రైతుల సౌకర్యార్థం 2021 నవంబర్ 23 నుంచి ఈ-అన్నదాత రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అయిందన్నారు. రైతులు వారి పట్టాదార్ పాసు పుస్తకం, ఆధార్, బ్యాంకు ఖాతా జిరాక్స్ ప్రతులతో పాటు రూ.150ల నగదును చెల్లిస్తే ఆయా రైతుల వివరాలను కేంద్ర ప్రభుత్వ వెబ్‌సైట్‌లో నమోదు చేసి ఈ-అన్నదాత కార్డును అందజేస్తామన్నారు. రిజిస్ట్రేషన్ చేయించిన రైతులు ప్రమాదవశాత్తు, రోడ్డు ప్రమాదంలో మృతి చెందినా, గాయపడి వికలాంగులైనా వారి కుటుంబ సభ్యులకు రూ.2 నుంచి రూ.25 లక్షల వరకు ప్రమాద బీమా లభిస్తుందన్నారు. మండలంలో సుమారు 13 వేల మంది రైతులు ఉండగా ఇప్పటి వరకు 1,205 మంది రైతులు ఈ పథకంలో రిజిస్ట్రేషన్ చేసుకుని కార్డులు పొందారని పేర్కొన్నారు. మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఈ పథకం అమలుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

శివుని రాతి విగ్రహం వితరణ

పెద్దతిప్పసముద్రం: పార్వతీ సమేత విరూపాక్షేశ్వర స్వామి ఆలయానికి ఓ భక్తుడు శివుని రాతి విగ్రహాన్ని బహూకరించినట్లు ఆలయ నిర్వాహకులు పట్టాభిరామయ్య తెలిపారు. బి.కొత్తకోటకు చెందిన ఆకుల మల్లికార్జున అనే భక్తుడు రూ.45 వేల విలువ చేసే రాతి విగ్రహాన్ని అందజేశారన్నారు. శనివారం ఆలయంలో జరిగే పూజల్లో భక్తులు పాలొనాలని ఆయన కోరారు.

మూడు రోజులపాటు శివరాత్రి ఉత్సవాలు

పెనగలూరు : మహాశివరాత్రికి మండలంలోని ఆలయాలు ముస్తాబు చేశారు. పెనగలూరులోని శివాలయంలో రామలింగయ్యస్వామి దంపతులు కల్యాణం, మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేసేందుకు ఆలయాన్ని ముస్తాబు చేశారు. అలాగే కోమంతరాజుపురంలో మూడురోజులపాటు మహాశివరాత్రి ఉత్సవాలు జరగనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. మండలంలోని కట్టావారిపల్లె, ఈటమాపురం రేణుకా ఎల్లమ్మతల్లి, చక్రంపేటలోని వీరబ్రహ్మంగారి మఠం, పెనగలూరు గట్టుమీద శివాలయం, నడిపిసిద్దవరంలోని శివాలయం, తిరుమలరాజుపేటలోని శివాలయం, తూర్పుపల్లి వద్ద ఉన్న బోడమల్లేశ్వరస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అలాగే సింగనమల ఆలయంలో మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు. నారాయణనెల్లూరులోని మూలస్థానేశ్వరస్వామి ఆలయంలో మహా సంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారంహోమాలు నిర్వహించారు.

డీపీఆర్ఓగా ఎంపికైన మద్దిరేవుల నోషిత



లక్కిరెడ్డిపల్లి: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గురువారం ప్రకటించిన పరీక్షా ఫలితాల్లో మద్దిరేవుల నోషిత డీపీఆర్ఓగా ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు ఖాళీలు ఉండగా ఏపీపీఎస్‌పీ గత ఏడాది నవంబర్ 6,7వ తేదీలలో పరీక్షలు నిర్వహించారు. నోషిత ఎంపీపీహెచ్‌డీ చదివారు. లక్కిరెడ్డిపల్లె మండలం, మద్దిరేవుల రెడ్డివారిపల్లెకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు విశ్వనాథరెడ్డి కుమార్తె నోషిత, ఈమె భర్త సబ్ ఇన్‌స్పెక్టర్‌గా హైదరాబాదులో విధులు నిర్వహిస్తున్నారు.

ఘనంగా అక్కదేవతలకు పూజలు

కేవీపల్లె : మండలంలోని గర్నిమిట్ట పంచాయతీ చింతమాకులపల్లెలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి సహకారంతో నిర్మించిన అక్కదేవతల ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కడప ఆర్జేడీపై దాడి హేయమైన చర్య

రాయచోటి టౌన్ : కడప ఆర్జేడీపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర నాయకుడు ఎస్. శివశంకర్‌రెడ్డి, జిల్లా నాయకులు రెడ్డెప్పరెడ్డి, డి. శ్రీధర్, పాట్టిరెడ్డి తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఏదైనా ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కోవాలే కానీ దాడి చేయకూడదని పేర్కొన్నారు. మంచి ఫలితాలు సాధించడానికి ఆయన సమీక్ష చేసే అధికారం ఆయనకు ఉందన్నారు. అలాంటి విషయాలను రాజకీయం చేయడం తగదని హితవు పలికారు. ఆయన జిల్లాలలో ఉప విద్యాధికారిగా, జిల్లా విద్యాధికారిగా, ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా రాయలసీమ జిల్లాలలో ఆయనకు ఒక ప్రత్యేక గుర్తింపు మంచి పేరు ఉందన్నారు. అలాగే ఆయన ఎప్పుడూ ఉపాధ్యాయులతో ఎంతో స్నేహపూర్వకంగా ఉంటారని అందుకే ఆయన పట్ల ఉపాధ్యాయులు ఎంతో అభిమానం చూపుతారని చెప్పారు. ఆయన ఎక్కడికి వెళ్లినా అందరూ మర్యాదపూర్వకంగా కలుస్తారని చెప్పారు. అలాంటి మంచి వ్యక్తిపై దాడి చేయడం అమానుషమన్నారు. దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం..

రామాపురం : కడప జిల్లా ఆర్‌జేడీ బి.ప్రతాప్‌రెడ్డిపై జరిగిన దాడి హీనమైన చర్య అని పీఎస్‌టీయూ రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ మజహరుల్ హక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గువ్వలచెరువు గ్రామంలోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ ఆర్‌జేడీ ప్రతాప్‌రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ ప్రజాస్వామ్యంలో ఏదైనా ప్రజాస్వాయుత్వంగా ఎదుర్కోవాలే తప్ప దాడి చేయడం దుర్మార్గపు చర్య అని, అధికారిగా సమీక్ష చేసే అధికారం ఉంటుందని, అది వద్దని చెప్పడం ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ సంఘాలకు అధికారం లేదన్నారు. ఆధారాలతో ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసుకోవాలే తప్ప దాడి చేయడం, ప్రాణాలు తీయడానికి ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆయనతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు సతీష్, జావిద్, ఇషాక్, శివకృష్ణ, ఇంతియాజ్, షౌకత్, వాణి సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

గాలివీడులో రథసారథులు, వలంటీర్ల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



హాజరైన కన్వీనర్లు, గృహసారథులు

గాలివీడు : సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్‌కే కల్యాణ మండపంలో గృహసారథులు, కన్వీనర్ల సమావేశాన్ని మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గృహ సారథులకు పార్టీ విధి విధానాలను ప్రతి ఇంటికి తెలియజేసే బాధ్యతను అప్పగిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు చేసిన మోసాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చిన హామీలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి తగిన గుర్తింపు ఇస్తామన్నారు. గృహసారథులు ఈ నెల 18 నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వెళ్ళి నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో రాయచోటి నియోజకవర్గం ఆదర్శంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. త్వరలో పార్టీ పంపిన కిట్లను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు మిట్టపల్లి వేదమూర్తి రెడ్డి, ఎంపీపీ జిల్లా సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి, జెడ్పీటీసీ ఖాదర్‌మోద్దీన్, రమేష్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలు

రాయచోటి టౌన్ : శివుడు ఆదిగురువుని ఆయన భోళా శంకరుడని ఆయన కరుణాకటాక్షాలు ప్రజలపై ఎల్లవేళ్లలా ఉండాలని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

తాగునీటి సమస్య తలెత్తకూడదు



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ చీర్ల నాగమ్మ, ఎంపీడీఓ విజయారావు తదితరులు

ఓబులవారిపల్లె : రానున్న వేసవిలో మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి చర్యలు లేకుండా సర్వసభ్య సమావేశాన్ని ముగించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ మండలంలో తాగునీటి కోసం కొత్తబోర్లను ఏర్పాటు చేసి నీటి ఎద్దడి తలెత్తకుండా చేయాలన్నారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల నాగమ్మ, వైస్ ఎంపీఈఫ గూడూరు గౌరీశంకర్‌రాజు, ఎంపీడీఓ విజయారావు, సర్పంచ్ పోలి పాపిరెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ సుంకేశుల రఫీ, సర్పంచ్‌లు జరుగు నారాయణరెడ్డి, మల్లెం ఈశ్వరయ్య, నరేంద్రరాజు, ఎంపీటీసీలు దుర్గా ప్రసాద్, రోహిణీ కుమార్‌రెడ్డి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.